క్లుప్తంగా

బెస్టు స్కూల్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక

సిద్దవటం: మండలం కేంద్రమైన సిద్దవటం లోని శ్రీసాయిహైస్కూల్‌కు బ్రెయిన్ ఫీడ్ అనే సంస్థ వారు బెస్టు ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేశారని పాఠశాల కరస్పాండెంటు పోలు వెంకటసుబ్బయ్య తెలిపారు. సిద్దవటంలోని స్థానిక పాఠశాలలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో బ్రెయిన్ ఫీడ్ అధినేతల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నామన్నారు. హెచ్ ఎం రేవతీదేవి ప్రతి విద్యార్థిని విద్యలో మంచి స్టాండర్డ్ పెంచడమే తమ విద్యా సంస్థ ముఖ్య లక్ష్యమని ఆమె అన్నారు.

ప్రత్యేక పూజలు

చిన్నమండెం : మండల పరిధిలోని మాండవ్యానది ఒడ్డున జల్లావాండ్లపల్లె సమీపంలో వెలసిసిన శ్రీ మండెం లక్ష్మీ నరసింహస్వామితో పాటు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కావడంతో స్వామి వారి మూలవిరాట్‌మూర్తులను, ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఆలయ అర్చకులు పలు పూజాదిక్రతువులను నిర్వహించారు.

వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణ

పెనగలూరు (ఓబులవారిపల్లె): మండల కేంద్రమైన సచివాలయం-2లో వైఎస్సార్ సీపీ జెండాను శనివారం వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు బీఎల్ నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఆయన తెలియజేశారు. వైఎస్సార్ సిపి నాయకులు ఆకుల చిన్న, సురేష్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు షామీర్ బాషా, యానాది నాయుడు, అబ్బిరెడ్డి వీరారెడ్డి, విశ్వనాథరెడ్డిలతోపాటు పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సాబ్జీ అమర్ రహే



సాబ్జీ చిత్రపటం వద్ద అంజలి ఘటిస్తున్న యూటీఎఫ్ నేతలు

రాయచోటి అర్బన్: పీడీఎఫ్ ఎమ్మెల్సీ కామ్రేడ్ సాబ్జీ అమరుడని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యస్. జాబీర్ అన్నారు. శనివారం పట్టణంలోని అలీమాబాద్‌వీధిలోని ప్రభుత్వ ఉర్దూ ఉన్నతపాఠశాల ఆవరణంలో యూటీఎఫ్ నేతలు సాబ్జీ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి దావూద్, నేతలు సురేంద్రా రెడ్డి, ప్రసాద్,హ పీజుల్లా, రఫీ, చంద్రశేఖరరెడ్డి, సిపాయుతుల్లా, ఆదిల్, రియాజ్, అమీనుల్లా, రఖీబ్, నాగేశ్వరరావు, రాజబాబు, సుబహాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



చంద్రాచారి భార్య వాణికి ఆర్థికసాయం అందించి భరోసా కల్పిస్తున్న కొరముట్ల

ఓబులవారిపల్లె: మంగంపేట అగ్రహారం గ్రామానికి చెందిన వైఎస్సార్ పార్టీ కార్యకర్త జి. చంద్రయ్య ఆచారి(40) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మృతుడి భార్య వాణికి లక్ష రూపాయలు ఆర్థికసాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చంద్రాచారి మొదటి నుంచి వైఎస్సార్ పార్టీ కార్యక్రమాల్లో ముందుండేవాడని అతని మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. ధైర్యంగా ఉండాలని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీమెటీరియల్‌తో విద్యార్థులు

రాజంపేట టౌన్: మండలంలోని హెచ్.చెర్లోపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన టెన్త్ విద్యార్థులకు శనివారం యూటీఎఫ్ సీనియర్ నాయకుడు నాగేశ్వర్‌గౌడ్ ఆర్థిక సహకారంతో ఆ యూనియన్ నాయకులు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల హెచ్‌ఎం మాట్లాడుతూ యూటీఎఫ్ నాయకులు తమ పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. యూటీఎఫ్ నాయకులు డీ.చెంగల్‌రాజు, పీ.వెంకటసుబ్బయ్య, జీ.నాగేంద్ర, ఉపాధ్యాయులు సూర్యారావు, జనార్దన్, చిన్న గంగయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు మేడా జగనన్న కానుక



నందలూరులో వలంటీర్‌కు బ్యాగును అందచేస్తున్న ఎమ్మెల్యే మేడా. ఎంపీపీ



సిద్దవటంలో వలంటీర్లకు దుస్తులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేడా

విధి నిర్వహణకు బ్యాగు, రెండు జతల దుస్తులు పంపిణీ

రాజంపేట: ఈ నెల 21న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి నియోజకవర్గంలోని వలంటీర్లకు జగనన్న కానుక ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఎంఆర్‌కేఆర్ సంస్థ ఆధ్వర్యంలో రూ.50లక్షలకు పైగా వ్యయం చేసి నియోజకవర్గంలోని 1495 మంది వలంటీర్లకు బ్యాగులు, రెండు జతల దుస్తులు ఇచ్చేందుకు విధంగా రూపకల్పన చేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ ప్రారంభించారు. శుక్రవారం ఒంటిమిట్టలో ప్రారంభమైన ఈ కార్యక్రమం శనివారం నందలూరు, సిద్దవటంలో కొనసాగింది. వేతనంతో పనిలేకుండా సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న వలంటీర్లకు మంచి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎంఆర్‌కేఆర్ సంస్థ అధినేత రఘునాథ్‌రెడ్డి తెలిపారు.

వలంటీర్ల సేవలు మరువలేం : ఎమ్మెల్యే

ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల అర్హులను గడప గడపనా గుర్తించి, వారికి లబ్ధి చేకూరేలా చేయడంలో వలంటీర్ల కృషి మరువలేమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం నందలూరు ఎంపీడీఓ సభాభవనంలో ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వలంటీర్ల సమావేశం నిర్వహించారు. వారికి బ్యాగులు, దుస్తులు పంపిణీ చేశారు. జడ్పీటీసీ గడికోట ఉషా సుబ్బారెడ్డి, ముదిరాజ్ స్టేట్ డైరెక్టర్ లక్ష్మీనరసయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు కలీం, జిల్లా వక్ఫ్‌బోర్డు సెక్రటరీ సయ్యద్ అమీర్, సర్పంచులు జంబు సూరి, మైనుద్దీన్, ఎంపీటీసీ సుభాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగసుబ్బయ్య, నాని, విశ్వనాథ్, కాకి చంద్ర, నవాబ్, మున్వర్ పాల్గొన్నారు.

సిద్దవటంలో.. సిద్దవటంలోని ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో శనివారం 209 మంది గ్రామ వలంటీర్లకు దుస్తులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నీల కంఠారెడ్డి, యూత్ విభాగం మండల కన్వీనర్ క్రిష్ణ చైతన్య, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌లు ఏకుల రాజేశ్వరిరెడ్డి, మల్లు సంజీవరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కృతజ్ఞతలు

రాజంపేట: మేడా మల్లికార్జునరెడ్డిని శనివారం మేడాభవన్ లో వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర సంయుక్తకార్యదర్శి కరీముల్లా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన ఈ పదవికి న్యాయం చేస్తానన్నారు.

ఉరుసు పోస్టర్ల ఆవిష్కరణ

నందలూరు(రాజంపేట): నందలూరు రైల్వేకేంద్రంలో వెలసిన శ్రీ హజరత్ ఖాదర్ వల్లి 132వ ఉరుసు మహోత్సవ ఆహ్వాన పత్రికలను రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గడికోట వెంకటసుబ్బారెడ్డి, ఎస్ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్,



అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల కో-ఆప్షన్ సభ్యులు కలిముల్లా ఖాన్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జెండా ఊరేగింపు

నందలూరు(రాజంపేట): నందలూరు రైల్వేకేంద్రంలో వెలసిన శ్రీహజరత్ ఖాదర్ వల్లి ఉరుసు మహోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన జెర్రీ జెండా ఊరేగింపును శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ, అరవపల్లె గ్రామంలోని సయ్యద్ అమీర్ ఇంటివద్ద నుంచి పురవీధుల మీదుగా దర్గా వరకు మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల నడుమ జెండా ఊరేగింపు ఉత్సాహంగా కొనసాగింది. ముస్లిం నాయకులు నందలూరు దర్గా చిన్న గురువులయ్య, షమీవుల్లా ఖాన్, చోటానూరు,



జెండా ఊరేగింపు దృశ్యం

సలీమ్, విశ్రాంతి ఉద్యోగి ఖాదర్ వల్లి, తాటి సుబ్బరాయుడు, ఆర్ముగం విశ్వనాథ్, నారపశెట్టి వేణు, శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య సంజీవిని ఆరోగ్యశ్రీ

- 18 నుంచి కొత్త ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ
- వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే జి.శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి : పేదల ఆరోగ్య సంజీవిని డా.వైఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ పథకమని వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే జి.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం జగనన్న ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ వైద్యాన్ని అందించడంతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లోనూ అధునాతన వైద్యసేవలు పొందేలా ఆరోగ్యశ్రీని వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం బలోపేతం చేస్తోందని తెలిపారు. రూ.5 లక్షల పరిమితిని ఉన్న ఆరోగ్యశ్రీ కార్డు పరిమితిని సీఎం జగన్ ఏకంగా రూ.25 లక్షలకు పెంచడం చారిత్రాత్మకమని కొనియాడారు. వచ్చే వారంలో రాయచోటిలో వంద పడకల ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని శ్రీకాంత్‌రెడ్డి అందులో పేర్కొన్నారు. కడప రిమ్స్‌ను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి, క్యాన్సర్ ఆసుపత్రి, మానసిక ఆసుపత్రులు త్వరలో అందుబాటులోకి వస్తాయన్నారు. ఉద్దానంలో మాదిరిగా కిడ్నీ ఆసుపత్రిని కూడా రాయచోటిలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం కావాలి

ఎంపీపీ చంద్ర

చిట్వేలి: స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ చంద్ర అన్నారు. శనివారం ఎంపీపీ సభా భవనంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధిని శాఖలవారీగా అధికారులు సభకు వివరించారు. పంచాయతీలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని రాజుకుంట సర్పంచ్ గత్తి నరసింహులు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్‌వీ మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం



అభివృద్ధిని వివరిస్తున్న తహశీల్దార్

రెడ్డి, ఎంపీడీఓ శివరామిరెడ్డి, తహశీల్దార్ శిరీషా, విద్యుత్ ఏఈ వెంకటాచలపతి, ఏపీఓ చంద్రకళ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయమార్కెట్ నూతన కమిటీ ఏర్పాటు

రాజంపేట: రాజంపేట వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్‌గా ములక్కాయ సుమిత్రను, ఆమె భర్త పోలి మురళీరెడ్డి (ములక్కాయల మురళీమోహన్‌రెడ్డి)ని వైస్‌చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గౌరవ చైర్మన్‌గా ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కొనసాగనున్నారు. కమిటీ సభ్యులుగా చెంగం శివప్రసాద్‌గౌడ్, పాపినేని వేణుగోపాల్‌రెడ్డి, చిట్టిబోయిన హరిబాబు, రామిరెడ్డిగారి మమత, షేక్ ప్యారీజాన్, కత్తినరసింహులు, జగన్నాథం వెంకటసుబ్బమ్మ, పిండిపోయిన లక్ష్మీదేవి, పల్లెమాధవి, బొమ్మవరం రాఘవేంద్రరెడ్డి, దొమ్మరాజుగోపాల్‌రాజులు నియమితులయ్యారు.ఈ సందర్భంగా మార్కెట్‌కమిటి వైస్‌చైర్మన్ పోలి మురళీరెడ్డి





సుమిత్ర, చైర్మన్   పోలి మురళీ , వైస్ చైర్మన్

మాట్లాడుతూ ఈ పదవి రావడానికి సహకరించిన ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిలకు కృతజ్ఞతలను తెలియచేశారు.

గ్రామాలలో అన్ని వీధులకు సీసీ రోడ్లు

వీరబల్లె (రాయచోటి టౌన్) : మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రధాన వీధులకు రాష్ట్ర ప్రభుత్వం సీసీ రోడ్లు వేయిస్తోందని దిగువ రాచపల్లె వైసీపీ నాయకులు, వీరబల్లె సొసైటీ అధ్యక్షులుకల్లూరు రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దిగువ రాచపల్లెలలో అన్ని ప్రధాన వీధులకు సీసీ రోడ్ల నిర్మాణాలను ప్రారంభించారు. అలాగే పల్లెల నుంచి పొలాలకు వెళ్లే దారులకు కూడా దారులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా పెద్ద పీట వేస్తోందని తెలిపారు.

మహాసభలను విజయవంతం చేయండి

రాయచోటి అర్బన్: జనవరి 7,8 తేదీల్లో కడప నగరంలో జరిగే రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యు) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ కళాశాల వసతిగృహంలో ఆయన ఆర్ఎస్‌యూ నేతలతో కలసి రాష్ట్రమహాసభల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ప్రత్యేక హోదా, కడప ఉక్కు పరిశ్రమ, అనంతపురంలో సెంట్రల్ యూనివర్శిటీ, బెల్, నాసిన్ పరిశ్రమ, కర్నూల్‌లో రూ.400 కోట్లతో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రైల్వేకోచ్‌ల నిర్మాణ పరిశ్రమ, తిరుపతిలో కండలేరు ప్రాజెక్టు, చిత్తూరు-చెన్నై-విశాఖ పారిశ్రామిక కారిడార్ నిర్మాణం లాంటి విభజన హామీలు ఒక్కటి అమలుకాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యు నేతలు కిరణ్‌కుమార్, సాయి,రెడ్డెయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



సభల లోగోను ఆవిష్కరిస్తున్న వీరాంజనేయులు

జిల్లా బీసీ సెల్ కార్యదర్శిగా పరుశురామ్

గాలివీడు : జిల్లా వైఎస్ ఆర్ సీపీ బీసీ సెల్ కార్యదర్శిగా పరుశురామ్‌ను రాష్ట్ర కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయి. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు అందాయని ఆయన మీడియాకు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి, మండల వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ యదుభూషణ్‌రెడ్డి, మండల మైనార్టీ నాయకులు ఖాదర్ మొహిద్దీన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



వంద రోజుల పనిదినాలు తప్పనిసరి

డ్వామా పీడీ మద్దిలేటి

రాజంపేట టౌన్: ఉపాధి హామీ పథకం కూలీలకు విధిగా వందరోజులు పనిదినాలను కల్పించాలని డ్వామా పీడీ ఎంసీ.మద్దిలేటి కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శనివారం ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఈనెల 4వ తేదీ నుంచి మండలంలో జరిగిన సామాజిక తనిఖీకి సంబంధించిన వివరాలను సిబ్బంది ప్రజావేదిక ముందు చదివి వినిపించారు. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి కూలీల చెల్లింపు, వస్తుసామగ్రి కొనుగోలుకు 9,22,59,193 ఖర్చు చేయగా అందులో 29,455 రూపాయిలు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. సంబంధిత సిబ్బంది నుంచి ఈ మొత్తాన్ని వసూలు చేయాలని ఆదేశించారు. 80 రోజులు పని దాటిన వారిని గుర్తించి వారు వంద రోజులు పని పూర్తి చేసుకునేలా పనులు కల్పించాలన్నారు. అమృత్‌సర్



మాట్లాడుతున్న పీడీ మద్దిలేటి

పనులు గుర్తించాలని ఆదేశించారు. పలు పంచాయితీల్లో తక్కువ పనిదినాలు కల్పించడంపై పీడీ సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల నిర్వహణపై అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ ఆర్థిక సంవత్సరాని కి మరో మూడు నెలల సమయం ఉందని, ఈలోపు ప్రతి ఒక్కరు లక్ష్యాలను అధిగమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ రవి, రాజంపేట అసిస్టెంట్ క్లస్టర్ ప్రాజెక్టు ఆఫీసర్ ప్రతాప్, జిల్లా విజిలెన్స్ అధికారి ప్రకాష్, ఎంపీడీఓ ఫణిరాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆకేపాటి పాదయాత్రకు ఘన స్వాగతం

ఓబులవారిపల్లె: అన్నమయ్య కాలిబాటలో జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ రెడ్డి చేస్తున్న తిరుమల పాదయాత్రకు శనివారం మండలంలో ఘన స్వాగతం లభించింది. కొర్లకుంట అడ్డరోడ్డులో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. చిన్నంపల్లె వద్ద మాజీ ఎంపీపీ తమ్మెద తిరుపాల్, మంగంపేట వద్ద డీఆర్‌సీసీయూ మెంబర్ తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి భారీ క్రేన్ సాయంతో గజమాలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతు జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి 21వ అన్నమయ్య కాలిబాట వెళ్లడం ,అన్నమయ్య కాలిబాటలో వందలదిమంది గోవిందమాల ధారులతో కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి సన్నిధికి చేరుకొని దర్శించుకొవడం గొప్పవిషయమని అన్నారు. మధ్యాహ్నం ముక్కావారిపల్లె జెడ్పీహెచ్ఎస్ ముక్కావారిపల్లె వద్ద ప్రీమియం హోండ షోరుమ్ ఎండీ మల్లు ప్రసాద్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఆకేపాటికి గజమాలతో సత్కరించారు. అంతకుముందు కడప మేయర్ సురేష్‌బాబు పాదయాత్రలో పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ మండలి కమీటి చైర్మెన్ పంజం సుకుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు ముక్కా మధుసూదన్‌రెడ్డి, ఓజీ శ్రీనివాసులరెడ్డి, తల్లెం రమణరెడ్డి, పీస్ రామసుబ్బారెడ్డి, కుమార్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, రామిరెడ్డి,ఎమ్మెస్ఆర్, ఎస్‌పీ శివారెడ్డి, అక్కిరెడ్డి మధురెడ్డి, చిట్వేలి కన్వీనర్ చెవ్వూ శ్రీనివాసులరెడ్డి, రైల్వేకొడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,వడ్డి చెంగల్‌రెడ్డి, మంగంపేట సర్పంచ్ మినుగు సుధాకర్, పాములు దిప కొరెడ్డి , వైఎస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనస్వాగతం

పుల్లంపేట: జిల్లాపరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి అన్నమయ్య కాలిబాటన 21వ మహాపాదయాత్ర శనివారం పుల్లంపేట మండలంలోని అనంతయ్యగారిపల్లి నుంచి రెడ్డిపల్లె వరకు సాగింది.అనంతయ్యగారిపల్లి గ్రామంలో బద్వేల్ ఎమ్మెల్యే సుధమణి, పుల్లంపేట వైఎస్సార్ సీపీ నాయకులు కుమార్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, జడ్పీటీసీ రామనాథం, పుల్లంపేట మండల కన్వీనర్ ముస్తాక్, మాజీ జడ్పీటీసీ టి తిరుపాల్‌లు అమరనాథరెడ్డి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.



ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొన్నా ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు



ఆకేపాటి,కడప మేయర్ సురేష్‌బాబుకు స్వాగతం పలుకుతున్న హోండా షోరుం ఎండీ ప్రసాద్‌రెడ్డి తదితరులు

మహాపాదయాత్రలో

చిట్వేలి: జడ్పీ చైర్మన్ అమరనాథరెడ్డి చేపట్టిన తిరుమల మహాపాదయాత్రలో శనివారం చిట్వేలి వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి కనీస వేతనం సవరణ చట్టం బోర్డు సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, రోడ్లు అభివృద్ధి కార్పోరేషన్ బోర్డు డైరెక్టర్ లింగం లక్ష్మీకర్ తదితరులు ఓబులవారిపల్లె మండలం, మంగంపేట వద్ద పాదయాత్రగా వెళ్తున్న ఆకేపాటి అమరనాథరెడ్డి బృందాన్ని కలిసి పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు.

జన నీరాజనం

రాజంపేట రూరల్: జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి చేపట్టిన 21వ తిరుమల మహాపాదయాత్రకు జనం అడుగడుగునా నీరాజనాలు పట్టారు. పట్టణ శివార్లలోని అశోక్ గార్డెన్ వద్ద నుంచి రెండవ రోజు పాద యాత్ర శనివారం వేకువ జామున 5గంటల సమయంలో మొదలయింది. పాదయాత్ర ఊటుకూరు, వెంకట రాజంపేట గ్రామాల మీదుగా పుల్లంపేట మండలంలోకి చేరుకుంది. దారంతా ఆధ్యాత్మికత ఉట్టి పడింది.

సమ్మెను మరింత ఉధృతం చేస్తాం

రాయచోటి అర్బన్ : అంగన్‌వాడీ కార్యకర్తల డిమాండ్లను నెరవేర్చకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అబ్బవరం రామాంజులు అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్‌వాడీ చేపట్టిన సమ్మెను 5వ రోజైన శనివారం కూడా కొనసాగించారు. సమ్మెలో భాగంగా శనివారం అంగన్‌వాడీ నల్లదుస్తులు ధరించి పురవీధులలో ప్రదర్శన చేసి నేతాజీ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్ళు సిద్దమ్మ, బంగారుపాప, ఖాజాబీ, నాగమణి, పద్మజ, మేరి సుమలత, జయమ్మ, అరుణ, అమ్ములు పాల్గొన్నారు.

రాజంపేట రూరల్: కోర్కెలు తీర్చాలంటూ అంగనవాడీలు చేపడుతున్న సమ్మె శనివారం 5వ రోజుకు చేరుకుంది. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు సీ రవికుమార్ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని చేపట్టిన ఈ సమ్మెకు టీడీపీ నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డి మద్దతు తెలిపారు. పాల్గొన్నారు.



రాయచోటి నేతాజి సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

డ్రైవింగ్ నైపుణ్యంతో కేఎంపీఎల్ పెంచాలి

డీఎం రమణయ్య

రాజంపేట: డ్రైవింగ్ నైపుణ్యంతో కేఎంపీఎల్ పెంచాలని రాజంపేట డిపో మేనేజరు గుండాల రమణయ్య అన్నారు. శనివారం డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక కేఎంపీఎల్ సాధించిన డ్రైవర్లకు ఆర్టీసీ నుంచి మంచి గుర్తింపు ఉంటుందన్నారు. కేఎంపీఎల్‌లో డ్రైవర్ విభాగంలో ఏపీరాజు మొదటి బహుమతిని, రెండవ బహుమతిని ఫిరోజిలు దక్కించుకున్నారు. ఇటువంటివారిని ఆదర్శంగా తీసుకొని మరికొంతమంది డ్రైవర్లు కెఎంపీఎల్‌ను పెంచాలన్నారు. కార్యక్రమంలో గ్యారేజి, ట్రాఫిక్, సూపర్‌వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.



డ్రైవర్లను అభినందిస్తున్న డీఎం రమణయ్య

కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన

రాయచోటి: విద్యార్థులు తమ తెలివితేటలను నిత్య జీవిత సమస్యల పరిష్కారాలకు వాడాలని, చెడుసావాసాలకు పోకూడదని సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర విద్యార్థులకు తెలియజేశారు. శనివారం రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఎన్ఎస్ఎస్, ఎల్‌క్యూఏసీ ఆధ్వర్యంలో కెరియర్ కౌన్సెలింగ్ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి ప్రముఖ సైకాలజిస్ట్, కెరియర్ కౌన్సిలర్ సుధీర్ సంద్ర, మెటామైండ్ అకాడమీ చైర్మన్ మనోజ్ కుమార్‌లు హాజరై మాట్లాడారు. సివిల్ సర్వీసెస్, ఇతర కాంపిటేటీవ్ పరీక్షల ప్రిపరేష్ గురించి ముఖ్యమైన మెళుకువలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం మునియా నాయక్, ఎల్‌క్యూఏసీ కో-ఆర్డినేటర్ బి కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రసాద్, ఛాంపియన్ విద్యాసంస్థల అధినేత ఖాదర్ వల్లి, మేటామైండ్ అకాడమీ అడ్వైజర్ విశ్వనాథ్ పాల్గొన్నారు.



డిగ్రీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పిస్తున్న సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర

తల్లిదండ్రుల భాగస్వామ్యంతో సమగ్రాభివృద్ధి

ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి

సంబేపల్లె : తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాల సమగ్రాభివృద్ధి సాధ్యమని ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం నిర్వహించిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందిస్తే పాఠశాల అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తూ ఉన్నారన్నారు. ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులు కూడా కష్టపడి చదవాలన్నారు. ఇంటిదగ్గర తమ పిల్లల నడవడికను తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలన్నారు. మార్చిలో నిర్వహించే పదోతరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఇప్పటి నుండే ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ బుజ్జిరెడ్డి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

లక్కిరెడ్డిపల్లి: ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై మండల, గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నమయ్య జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి రామకృష్ణమరాజు పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లి మండలం, దప్పేపల్లి యూనిట్ గుడ్లవారిపల్లి గ్రామంలో ఏటీఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్, డ్రాట్ ప్రూట్ మోడల్ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఏపీఎం నిరంజన్ పలు సూచనలు చేశారు. మండల ప్రకృతి వ్యవసాయ అధికారి వెంకటరమణ, యూనిట్ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

అభినందన

రాజంపేట: అనంతపురం జెఎన్‌టీయు పరిధిలోని ఇంజనీరింగ్, ఫార్మశీ కళాశాలలకు సంబంధించి ఇటీవల ప్రకటించిన ఉత్తమ ఫిజికల్ డైరక్టరు అవార్డుకు ఏఐటీఎస్ పీడి డా.నాగముని ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈనెల 13న అనంతపురం జెఎన్‌టీయుఏ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రదానోత్సవసభలో వీసీ రంగజనార్ధన్, రిజిస్ట్రార్ శశిధర్ చేతులు మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ నేపథ్యంలో నాగమునిని ఏఐటీఎస్ యాజమాన్యం శనివారం అభినందించింది.